క్లుప్తంగా

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వెంకటేశ్వర్లు



సూర్యాపేటఅర్బన్ : సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తాను ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ జిల్లాలో ఆగస్టులో జరిగిన పార్టీ నాలుగవ మహాసభల లో ఎన్నిక జరిగినట్లు ఆయన వెల్లడించారు. జూన్ 8, 2025న సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో తాను మూడోసారి సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యానని, ఆ నమ్మకంతోనే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అవ కాశం కల్పించడం తన అదృష్టమని పేర్కొ న్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్య దర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి, ఇతర రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జయప్రదం చేయాలి

సూర్యాపేట అర్బన్ : సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు జరిగే వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను గ్రామాగ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేటలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన సీపీఎం త్రీ టౌన్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీర తెలంగాణ సాయుధ పోరా ట యోధులను అవమానపరిచే విధంగా కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని, వాటిని తిప్పికొట్టాలని కమ్యూనిస్టు శ్రేణులకు సూచిం చారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ స భ్యులు మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, సీపీఎం త్రీ టౌన్ కార్యదర్శి చెట్లంకి యాదగిరి, త్రీ టౌన్ కమిటీ సభ్యులు నారాయణ వీరారెడ్డి, మేకనబోయిన సైదమ్మ, మండడి రాంరెడ్డి, కామల్ల లింగయ్య, సైదులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

మద్దిరాల : ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డి వాము దగ్ధమైన సంఘటన మండల కేంద్రం లో గురువారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రా నికి చెందిన భాషబోయిన చంద్రయ్య తన వ్యవసాయ భూమి వద్ద నిల్వ ఉంచిన 300 గడ్డిమోపుల గడ్డివాముకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. దీంతో గడ్డి పూర్తిగా దగ్ధ మైంది. రూ.లక్ష నష్టం వాటిల్లిందని, ప్రభు త్వం రైతును ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభు త్వాన్ని కోరుతున్నారు.

విద్యాజ్యోతి పథకం సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి : ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం కెన రా బ్యాంకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి పథకాన్ని ప్రవేశపెట్టిందని కెనరా బ్యాం క్ మేనేజర్ వెంగళరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు ప్రోత్సాహక బహుమతిని అందజేసి మాట్లా డారు. ఉత్తమ ప్రతిభ గల 5, 6, 7 తరగతుల విద్యార్థులకు మూడు వేల రూపాయల చొప్పున, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 5000 రూపాయల చొప్పున నగదును అందజే శారు. ఆయనతోపాటు ప్రిన్సిపాల్ సంధ్యా రాణి, బ్యాంకు సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి



మాట్లాడుతున్న ఎల్‌డీఎం వెంకటనాగప్రసాద్

అర్వపల్లి : రైతులు, వ్యాపారులు తాము తీసు కున్న బ్యాంకు రుణాలను సరైన సమయానికి తిరిగి చెల్లించాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటనాగప్రసాద్ సూచించారు. మండలం లోని లోయపల్లి గ్రామంలో గురువారం జరి గిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. పొదుపు ఖాతాదారులు తమ ఖాతాలకు కేవైసీ, నామినీ నమోదు చేసుకోవడం చాలా అవసరమని చెప్పారు. అలాగే పంట రుణా లను రెన్యూవల్ చేసుకోవడం వల్ల కలిగే లాభాలను, పొదుపు, బీమా పథకాలను వివ రించారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం ఎస్‌బీఐ మేనేజర్ బదావత్ రామకృష్ణ, సీఎస్‌పీ తాడూరి రామకోటి, సీఎఫ్ఎల్ టీం సభ్యులు నరేష్, రామకృష్ణ, అఫ్రీన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు.. ఆదర్శమూర్తులు

- ఉత్తమ బోధన, సేవా దృక్పథంతో మార్గదర్శకులుగా నిలుస్తున్న టీచర్లు




ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన ఆటోలో వెళ్తున్న చెట్లముకుందాపురం స్కూల్ విద్యార్థులు

పెన్‌పహాడ్ : అనంతారం జెడ్పీహెచ్ఎస్, చెట్లము కుందాపురం ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్యను పెంచడానికి, నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు ఇచ్చిన హామీలను నిలబె ట్టుకుంటూ కొందరు ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తు న్నారు. ఈ ఉపాధ్యాయుల అంకితభావం, నిస్వార్థ సేవను ఆయా గ్రామాల ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఇలాంటి ఉపాధ్యాయుల బృందం మాదిరిగానే అం దరు ఉపాధ్యాయులు కృషి చేస్తే ప్రభుత్వ పాఠశాల లు విద్యార్థులతో కళకళలాడుతాయి.

ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయులు..

తాము విధులు నిర్వహిస్తున్న పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిస్తు న్నారు ప్రభుత్వ ఉపాధ్యాయులు. పెన్‌పహాడ్ మండ లం చీదెళ్ల ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా విధు లు నిర్వహిస్తున్న కొప్పుల శోభ తన చిన్నకుమా రుడు సిద్ధార్థ అర్యన్‌రెడ్డిని అదే పాఠశాలలో 4వ తర గతిలో చేర్పించింది. అదే విధంగా చెట్లముకుం దాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తున్న వేల్పుల జాకోబు రాజకు మార్ తన కుమార్తె ఎలిజబెత్ అమూల్యను అదే పాఠశాలలో 3వ తరగతిలో చేర్పించి పలువురికి ఆద ర్శంగా నిలిస్తున్నారు.

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన..



ఏబెల్ శశికుమార్ గీసిన చిత్రం



ఏబెల్ శశికుమార్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయప ల్లి జెడ్పీహెచ్ఎస్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, క్వాలిఫైడ్ సైకాలజిస్ట్, కవి డాక్టర్ కొత్తపల్లి ఏబెల్‌శశికు మార్ వినూత్న రీతిలో విద్యాబోధన చేస్తున్నారు. సైన్స్‌కు సంబంధించి చిత్రా లు, కార్టూన్లు, పాటలు, పద్యాలు, కథల రూపంలో బోధిస్తుంటారు. పిల్లలకు సులువుగా అర్థంకావడం కోసం ఈ విధంగా బోధన చేస్తున్నారు. అలాగే వస్తువులు, బొమ్మలు, పండ్లు, ఇతర పరికరాలను ప్రత్యక్షంగా చూపిస్తూ పాఠం చెబుతారు. 30 మూలకాలను పాట రూపంలో స్వయంగా రచించి గానం చేస్తూ విద్యార్థులకు మూలకాల పేర్లు వచ్చే విధంగా బోధన సాగిస్తారు. భౌతిక, రసాయన శాస్త్ర సూత్రాలను కథల రూపంలో వినూత్నంగా చెబుతారు. అత్యంత కఠినమైన విషయాలను సులువుగా నేర్చుకునేలా చిట్కాలను కనిపెట్టారు. అలాగే పిల్లలకు రచనలు, కవిత్వం, డ్రాయింగ్, వివిధ అంశాలలో మెలకువలు నేర్పుతున్నారు.



తాము గీసిన సైన్స్ చిత్రాలతో విద్యార్థినిలు

‘అర్జున్ చక్రవర్తి’ చిత్ర యూనిట్ సందడి



కేక్ కట్ చేస్తున్న డైరెక్టర్ చామకూరి విక్రాంత్

సూర్యాపేట : నల్లగొండ జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు అర్జున్ చక్రవర్తి చరిత్ర ఆధారంగా సూ ర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగొండ గ్రామా నికి చెందిన యువ డైరెక్టర్ చామకూరి విక్రంత్ రుద్ర నిర్మించిన అర్జున్ చక్రవర్తి చిత్రాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని తిరుమల మల్టీప్లెక్స్‌లో ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా చిత్ర డైరెక్టర్ చామకూరి విక్రాంత్ రుద్రతో పాటు చిత్ర యూనిట్ బృందం థియేటర్‌లో సందడి చేశారు. సినిమాపై అభిమాను ల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైరెక్టర్ విక్రాంత్ రుద్ర మాట్లాడుతూ.. ఈ చిత్రం డైరెక్టర్‌గా తనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిం దని తెలిపారు. చిత్రానికి ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. ఈ చిత్రంలో హీరోగా విజయరామరాజు, హీరోయిన్‌గా సిజారోజ్‌లు న టించారని, శ్రీనిగవ్వల లిరిక్స్ అందించినట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర తల్లిదండ్రులు చామకూరి ఉప్పయ్య సీతమ్మ, సోద రుడు నరేష్, జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్య క్షుడు కాంపాటి రాధాకృష్ణ, రిటైర్డ్ టీచర్ ఖమ్మం పాటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి



సద్దల చెరువు వద్ద ఏర్పాటు చేసిన భారీ క్రేన్



చెరువు కట్టకు వెళ్లే మార్గంలో పోస్తున్న స్టోన్ డస్ట్

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణంలో శుక్ర వారం నిర్వహించే వినాయకుడి విగ్రహాల నిమ జ్జనం కార్యక్రమంలో భాగంగా సద్దల చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. చెరువు కట్టపై, వాహనాలు వెళ్లే ర్యాంపులపై స్టోన్ డస్ట్ పోసి రాకపోకలకు ఇబ్బందు లు లేకుండా చేశారు. మూడు భారీ క్రేన్‌లు ఏర్పాటు చేశారు. శంకర్ విలాస్ నుంచి కోర్టు చౌరస్తా వరకు, అలాగే చెరువు కట్టపై లైటింగ్ ఏర్పాటు చేశారు.

పత్తి దిగుమతులపై పన్ను తొలగించొద్దు



ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

సూర్యాపేట అర్బన్ : కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమ తులపై ఉన్న 11 శాతం పన్నును తొలగిస్తూ జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యద ర్శి మండారి డేవిడ్ కుమార్, అఖిల భారత వ్యవ సాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట సం యుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో నిర్వ హించిన ధర్నాలో వారు మాట్లాడారు. పత్తి దిగుమ తులపై ఉన్న పన్నును రద్దు చేయడం వల్ల రైతులు తీవ్ర నష్టాల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చాక మార్కెట్‌లో సరైన మద్దతు ధర లేక రైతులు దళారులకు తక్కువ ధరకే అమ్ము కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, బహుజన మహాసభ రాష్ట్ర నాయకుడు నారపోయిన వెంకట యాదవ్, సీపీయూఎస్ఐ (ఆర్ఎం) రాష్ట్ర కార్యదర్శి చామ కూర నరసయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొప్పుల రజిత, నాగిరెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగు మతి సుంకాన్ని తగ్గిస్తూ నోటిఫికేషన్ జారీ చేయడా న్ని వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యం లో తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలకు తలొగ్గి పత్తిపై 11శాతం సుంకాన్ని తగ్గించడం రైతులను ఆత్మహత్యలకు ప్రేరేపించడమేనని అన్నారు. కార్యక్రమంలో ఏఐకే ఎంఎస్ జిల్లా కమిటీ సభ్యుడు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ నాయకులు యానాల వెంకట్‌రెడ్డి, ఐఎ ఫ్‌టీయూ జిల్లాసహాయ కార్యదర్శి దేసోజు మధు, డప్పు రామన్న, దాసరి శ్రీనివాస్, దగ్గుల మల్లయ్య, సామ నర్సిరెడ్డి, పులుసు మల్లయ్య, చీమల మల్ల య్య, కూసు రాము, మహేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

నాగారం : గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెం టనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి అన్నారు. సీపీఎం పోరు బాటలో భాగంగా గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల క మిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపూరి వెంకటే శ్వర్లు, దేవరకొండ వెంకన్న, మల్లయ్య, పుల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరుబాట

పెన్‌పహాడ్ : గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపా యాలు కల్పించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. గురువారం మం డల పరిధిలోని భక్తాళాపురం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మా ణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. గ్రామం లో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి వస్తోందని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండి ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నా యని తెలిపారు. అర్హులందరికీ పెన్షన్లు, ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు నెమ్మాది అడివయ్య, ఇరుగు రమేష్, నెమ్మాది పీరయ్య, గోపాల్‌దాసు వెంకన్న, నర్సయ్య, సోమయ్య, రాములమ్మ పాల్గొన్నారు.

దివ్యాంగులకు శిక్షణ

ఆత్మకూర్ (ఎస్) : దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పనపై మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాల యంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు వారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజూరైన స్వయం ఉపాధి యూనిట్ల పత్రాలను డీఆర్‌డీఏ డీపీఎంలు బెనర్జీ, అరుణ్‌కుమార్‌లు దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీఎం లు వినోద్, సైదయ్య, సెర్ప్ సీసీలు, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : వర్ధమానుకోటకు చెందిన నర్సింగ ఎల్లా గౌడ్ మాతృమూర్తి నర్సింగ సావిత్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా నర్సింగ ఎల్లాగౌడ్ 1997–98 టెన్త్ క్లాస్ స్నేహితులు గురువారం మృతురాలి చిత్రపటానికి నివాళులరి ్పంచారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి రూ.11వేల ఆర్థికసాయం అందజేశారు.

పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడి కల్ కళాశాలకు అనుసంధానంగా జీజీహెచ్ ఆవర ణలో నిర్మాణమవుతున్న టీచింగ్ హాస్పిటల్ పను లను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదే శించారు. జీజీహెచ్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్ పనులను పరిశీలించారు. ఆయ న వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ శ్రావణ్ కుమా ర్, ఆర్ఎంఓ జనార్దన్, సాయినాథ్ రెడ్డి, ఏఈలు లోహిత్, మనోజ్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

భానుపురి : జిల్లాలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారుల తో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అం గన్‌వాడీ కేంద్రాల్లో టాయిలెట్స్ పనులను వెంటనే పూర్తిచేసి వాటికి బిల్లులు త్వరగా చెల్లించాలని ఆదే శించారు. ఇందిరమ్మ ఇళ్ల ఫేస్ -1, 2లో మంజూరై పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇళ్ల పను లు మొదలుపెట్టే చర్యలు తీసుకోవాన్నారు. సమావే శంలో డీఆర్‌డీఓ అప్పారావు, డీపీఓ యాదగిరి, డివి జనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, హౌసిం గ్‌పీడీ సిద్ధార్థ, ఎంపీడీఓలు, మండల స్పెషల్ ఆఫీ సర్లు, హౌసింగ్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్లా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

సూర్యాపేట అర్బన్ : సమస్యల పరిష్కారానికి పోరాడుదామని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ మాదిగ అధ్యక్షతన జిల్లాకేంద్రంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ సంఘాల జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మా ర్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా ఇన్ చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, వీహెచ్‌పీ ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ గడ్డం ఖాసిం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాట్లాడారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు సెప్టెం బర్ 9న ఉన్నందున మంద కృష్ణ మాదిగ ఆదేశాను సారం వికలాంగుల మహాగర్జనను వాయిదా వేసి నట్లు తెలిపారు. ఈ నెల 8న కలెక్టరేట్ ముట్టడి కార్య క్రమాన్ని పెద్ద ఎత్తున జరపాలని, అదేవిధంగా 12 మండల ఆఫీసుల ఎదుట ధర్నాలు నిర్వహించాలని అన్నారు. 21 నుంచి 26వరకు గ్రామపంచాయతీల ఎదుట దీక్షలు నిర్వహించాలని, 26న జాతీయ రహ దారి దిగ్బంధనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకు లు కర్ల విజయరావు, ఎర్ర వీరస్వామి, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఏపూరి రాజు మాదిగ, సత్యరాజు, కొత్తపెల్లి ఆంజనేయులు, బొజ్జ వెంకన్న మాదిగ, మేడి కృష్ణ మాదిగ, చింత సాంబయ్య, మాదిగ, గంట భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తుగా టీచర్స్ డే



అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో టీచర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



అర్వపల్లి : కాసర్లపహాడ్ పీఎస్‌లో..



నూతనకల్‌లో..

అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో గురు వారం ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఓ, హెచ్ఎం కుంభం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే కాసర్లపహాడ్ పీఎస్‌లో మాజీ హెచ్ఎం విడెం ఉపేం దర్‌ను ఇన్‌చార్జి హెచ్ఎం దబ్బేటి యాదగిరి సన్మా నించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి శ్రీనివాస్‌గౌడ్, కోన పుష్పలత పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నూతనకల్ : ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్క రించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ నగ ర్‌కు చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురు వారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం సాయిలు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సేవలు అభినందనీయం

విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయుడు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల వి ద్యాధికారి రాములు నాయక్ అన్నారు. గురువారం ఎర్రపహాడ్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యా యుడు సామ నవేందర్‌రెడ్డి రూ.20వేల వ్యయంతో 72మంది విద్యార్థులకు అలారం గడియారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డి.శివయ్య, ప్రధానోపాధ్యాయులు అనం తుల కళావతి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ ధర్మా రపు వెంకటమ్మ, ఉపాధ్యాయులు శ్రీరామదాసు మాధవి, ఏనుగుల జ్యోతి, సీఆర్పీలు రవీందర్, జానకిరాములు, వీరస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూర్(ఎస్)లోని పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూతం యాక మల్లు, రమేష్, శ్రీను, కరుణాకర్, తిరుమలేష్, గణే ష్, సుధాకర్, కృష్ణయ్య, శ్రీధర్, రుక్మిణి, జ్యోతి, రం గారెడ్డి, సంతోష్, లక్ష్మి, నిర్మల, స్వప్న పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎస్) : పీఎంశ్రీ ఆదర్శ పాఠశాలలో..



నూతనకల్ : విద్యార్థులకు అలారం గడియారాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ రాములు నాయక్

వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : సబ్సిడీపై అందించే వ్యవసాయ పరికరా ల కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మం డల వ్యవసాయశాఖ అధికారి కృష్ణకాంత్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల తో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ మహిళా, చిన్న, సన్న కారు (5ఎకరాల లోపు ఉన్న) రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నాగారం మండలానికి చేతితో లేదా బ్యాటరీతో మందు కొట్టే పంపులు 182, పవర్/ తైవాన్ స్ప్రేయర్లు 27, రొటొవెటర్లు 9, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ 1, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్ లు 2, పవర్ టిల్లర్‌లు 2, మొక్కజొన్న పొట్టు తీసే యంత్రం 1, గడ్డి కట్టే యంత్రం 1, ట్రాక్టర్‌తో దున్నే పనిముట్లు (కల్టివేటర్, డిస్క్ హ్యారో, నాగలి, దమ్ము చక్రాలు మొదలైనవి) 12, పొలం గట్లు చెక్కే యం త్రాలు 2 మంజూరైనట్లు తెలిపారు. అర్హులైన రైతు లు ఈనెల 15లోపు మండల వ్యవసాయశాఖ కార్యా లయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అర్వపల్లి : రైతులకు రాయితీపై వ్యవసాయ పని ముట్లు మంజూరయ్యాయని మండల వ్యవసాయ అధికారి పెండోట గణేష్ తెలిపారు. గురువారం రైతువేదికలో విలేకరులతో మాట్లాడారు. చేతితో, బ్యాటరీతో మందు పిచికారీ చేసే పంపులు 181 మంజూరయ్యాయని చెప్పారు. అలాగే 26 తైవాన్ స్ప్రేయర్లు, 8 రోటోవేటర్లు, 2 డ్రిల్‌మిషన్లు, 12 కల్టివేటర్లు, నాగలి, దమ్ముచక్రాలు, 1 పొలం గట్టు వరాలు చెక్కే యంత్రం, 1 కలుపు తీసే పవర్ వీడర్, 2 బ్రష్ కట్టర్లు, 1 పవర్ టిల్లర్ మంజూరైనట్లు తెలిపారు. ఈ నెల 15లోపు అర్హులైన రైతులు దర ఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 8977755373 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. ఈ సమా వేశంలో ఏఈఓలు శోభారాణి, సత్యం పాల్గొన్నారు.

పొలాలకు వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని వినతి

నాగారం : నాగారం రెవెన్యూ పరిధిలోని పెద్ద చెరువు కింద బాపనిబావి సమీపంలో ఉన్న సాగు నీటి కాలువను కొందరు వ్యక్తులు కబ్జా చేసి, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నా రని ఆరోపిస్తూ పలువురు రైతులు గురువారం తహ సీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ షాహిన్‌బేగంకు వినతి పత్రం అందజేశారు. కాలువ భూమిని కబ్జాచేసి ఫెన్సింగ్ వేయడంతో పొలాలకు వెళ్లేందుకు వీలులేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రెవెన్యూ అధికారులు విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు ఎలుక శ్రీను, తంగెళ్ల సత్యనారాయణ, శివరాత్రి విజయ్, మల్లమ్మ, సునీత, రేణుక, వీరయ్య, వెంకన్న, రవి, నరేష్, జోతయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

యూరియా కోసం రైతుల పడిగాపులు



ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూరులో పీఏసీఎస్ వద్ద బారులుదీరిన రైతులు



తుంగతుర్తిలో చెప్పలను క్యూలో ఉంచి..



చివ్వెంలలో పడిగాపులు కాస్తున్న రైతులు

వ్యాసరచన పోటీలు

నాగారం : ఎల్ఐసీ 69వ వారోత్సవాల సందర్భం గా పసునూర్ మోడల్‌స్కూల్‌లో ఎల్ఐసీ తిరుమల గిరి శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎల్ఐసీ తిరుమలగిరి శాఖ మేనేజర్ దేవరకొండ అనిల్ కుమార్ మాట్లా డారు. ఎల్ఐసీ సంస్థ 10వ తరగతిలో 90శాతంపై గా మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేస్తుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తులు చేసు కోవాలన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదా నం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.చంద్ర బాబు, ఎల్ఐసీ ఏజెంట్లు కదారి సోమయ్య, గిలక త్తుల సత్యనారాయణ, గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు పునర్నిర్మాణంలో పాలకుల నిర్లక్ష్యం



పాదయాత్ర నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నూతనకల్ : మండల కేంద్రం నుంచి వెంకెపల్లి వరకు గుంతలమయమైన రోడ్డును పునర్నిర్మించ డంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం రోడ్డు నిర్మాణం కోసం వెంకెప ల్లి నుంచి మండల కేంద్రం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఆమె పాల్గొని మాట్లాడారు. రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి నడవడానికి కూడా వీలులే కుండా మారిందని తెలిపారు. రహదారి పునర్ని ర్మాణం కోసం సీపీఎం ఆధ్వర్యంలో పలుమార్లు ఆం దోళనలు నిర్వహించినప్పటికీ పాలకుల్లో చలనం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే సామేల్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సూర్యాపేట – దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కందాల శంకర్‌రెడ్డి, బొజ్జ శ్రీను, బత్తుల జనార్దన్‌రావు, చూడి మధుసూదన్‌రెడ్డి, బత్తుల తిరు మలేష్, కట్టా నర్సిరెడ్డి, తొట్ల లింగయ్య, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, కూసు సైదులు, హరీష్ పాల్గొన్నారు.